నవభూమి
www.navabhoomi.net
9 విజయవాడ
సోమవారం
3 మార్చి 2025

# రంజాన్ మాసం వేళ మసీదుల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు

◆ తాగునీరు, విద్యుత్‌కు అసౌకర్యం ఉండకూడదు ◆ మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం



**అనంతపురం మార్చి 02 నవభూమి** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని మసీదుల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరించబోతున్న ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం పరిధిలోని మసీదుల్లో ఉపవాస దీక్ష విరమణ, ప్రార్థనల సమయాలలో విద్యుత్, వాటర్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 4 పంచాయతీలలో మసీదులలో కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉపవాస దీక్ష పరులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## అత్యంత వైభవంగా కొల్లేటికోటలోని పెద్దింటి అమ్మవారి జాతర(తీర్థం) వార్షిక మహోత్సవం





**దెందులూరు, మార్చి 2** (కైకలూరు) ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ వారి జాతర అత్యంత వైభవంగా కనుల పండుగ జరుగుతుంది. కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసి చల్లని తల్లిగా కోరిన కోరికలు తీర్చే కలపవల్లిగా సంతాన లక్ష్మిగా ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ వారి జాతర తీర్థం వార్షిక మహోత్సవములు అత్యంత వైభవంగా ఆలయ శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంతో వేలాదిమంది భక్తులు వచ్చి దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రస్తుతం దుపచర్ల లో ఉంటున్న గౌడ సంఘం నాయకులు జొన్నా చిరంజీవి అలియాస్ బాబి జన్మదిన సందర్భంగా దోబుచర్ల గ్రామంలో ఫ్యాక్టరీ కార్మికులందరూ కలిసి పెద్దింట్లమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. జొన్నా చిరంజీవి అలియాస్ బాబి జన్మదిన సందర్భంగా జొన్నకూటి మౌనిక అలియాస్ పండు జొన్నకూటి బన్ను. అలియాస్ బక్కోడు. జొన్నకూటి బబ్లు అలియాస్ సూపర్ గుడ్ స్టూడెంట్ ల ఆధ్వర్యంలో పెద్దింట్లమ్మ తల్లిని దర్శించుకుని మేకపోతును అమ్మవారికి సమర్పించుకుని మొక్కు తీర్చుకున్నారు అనంతరం పెద్దింట్లమ్మ తల్లిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు

## నేడు మేదినరావుపాలెంలో దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ఆధ్వర్యంలో రమేష్ బాబు జన్మదిన వేడుకలు

### లూబి, సాబార్ మోటర్ డీలర్ బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమేష్ బాబు జన్మదిన వేడుకలు



**దెందులూరు మార్చి 2** తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు. మేదిన రావు పాలెం గ్రామ ప్రముఖులు బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. లూబీ మరియు సాబార్ మోటర్ డీలర్ సుజాత ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత బాదంపూడి రమేష్ బాబు జన్మదిన వేడుకలు సోమవారం దెందులూరు మండలం మేదిని రావు పాలెం లోని ఆయన నివాసంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు బాదంపూడి రమేష్ బాబు అభిమానుల ఆధ్వర్యంలోనూ మోటర్ల మెకానిక్ అసోసియేషన్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయని బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బాదంపూడి రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పలు హిందూ దేవాలయాలు చర్చిల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసిన అనంతరం వృద్ధులకు దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో దుస్తులు దుప్పట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అనంతరం భారీ అన్నదానం నిర్వహించడం జరుగుతుందని బాదంపూడి రమేష్ బాబు తెలిపారు

## మిస్టర్ ఇండియా పోటీలలో చారుగుండ్ల శివ తేజ విజయకేతనం




**అనంతపురం మార్చి 02 నవభూమి** మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో చారుగుండ్ల శివ తేజ విజయకేతనం ఎగరవేశారు. వివిధ రాష్ట్రాల వారు పాల్గొన్న మిస్టర్ ఇండియా పోటీలలో రెండవ స్థానము తో సిల్వర్ మెడల్ ను దక్కించుకున్నాడు. గత రాత్రి బెంగళూరు లో జరిగిన ఎన్ బీ ఎఫ్ ఎఫ్ క్లాసిక్ ఆధ్వర్యం లో జరిగిన మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము తరుపున పాల్గొన్న చారుగుండ్ల శివ తేజ క్లాసిక్ మెన్ ఫిజిక్ 175 సెంటి మీటర్ల విభాగం లో రెండవ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ తో సత్తా చాటారు . తమ గురువు ముకేష్ గహ్లోట్ మార్గ నిర్దేశనం, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం , నిరంతర కఠోర శ్రమ , అంకుట దీక్ష , పట్టుదలే విజయానికి కారణమని శివ తేజ తెలియజేశారు. ఇంకా బాడీ బిల్డింగ్ లో తాను సాధించాల్సినది చాలా ఉందని దాని కోసం ఎంత కష్టమైన భరించడానికి సిద్ధమన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లి తండ్రులు మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్, టీచర్ అరుణ,వైద్య అధికారులు , సిబ్బంది మరియు అనంత నగర వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేధా దక్షిణామూర్తి స్వామి వారిని దర్శించుకున్న తపన సంస్థల చైర్మన్ గారపాటి చౌదరి

◆ ఘనంగా అత్యంత వైభవంగా కనుల పండుగగా శివరాత్రి ఉత్సవాలు



**దెందులూరు మార్చి 2** జిల్లాలోనే అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో స్వయంభుగా వెలసిన శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ జరుగుతున్నాయి ఆదివారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు తపన స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు. భారతీయ జనతా పార్టీ





రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతా రామాంజనేయ చౌదరి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్. భారతీయ జనతా పార్టీ నాయకులు వేమన గణపతి. చీకటి ప్రభువు.కొబ్బరికాయల వ్యాపార సంఘం మేస్త్రి మోదుగుమూడి రాంబాబు. వేమన మాణిక్యాలరావు తో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ని ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు రాత్రి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారిని దర్శించుకున్నారు కోలాటం భజన పలు సాంస్కృతి కార్యక్రమాలు డ్యాన్స్ బేబీ డ్యాన్స్ సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎస్సైగా శిక్షణ పూర్తి చేసుకున్న దెందులూరు హెడ్ కానిస్టేబుల్ హమీద్ కుమారుడు షేక్ ఆఫీర్ అలీ

◆ పలువురు అధికారుల ప్రశంసలు అందుకున్న ఎస్ఐగా శిక్షణ పూర్తి చేసుకున్న షేక్ అఫీర్ అలీ





**దెందులూరు మార్చి 2** ఎంతో క్రమశిక్షణతో పట్టుదలతో కఠినంగా ఉండే పోలీసు శిక్షణ పూర్తి చేసుకుని ఎస్ఐగా షేక్ అలీ శిక్షణ పూర్తి చేసుకున్నారు. దెందులూరు మండలం దెందులూరు పోలీస్ స్టేషన్లో రైటర్ గా హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న షేక్ అమీద్ కుమారుడు షేక్ అఫీర్ అలీ అనంతపురం పోలీస్ శిక్షణ కేంద్రంలో ఎస్ఐగా శిక్షణ పూర్తి చేసుకుని ఏలూరు రేంజ్ లోని డిఐజికి శిక్షణ అనంతరం రిపోర్ట్ చేశారు. లాండ్ ఆర్డర్ లో ఎస్ఐగా శిక్షణ పూర్తి చేసిన షేక్ అఫీర్ హాలిని తండ్రి హెడ్ కానిస్టేబుల్ షేక్ అమీద్ తల్లి షేక్ హసీనా కుటుంబ సభ్యులు అభినందించారు ఎస్సై అయిన కుమారుడిని చూసి హెడ్ కానిస్టేబుల్ షేక్ అమీద్ ఆనందానికి అంతులేకుండా పోయింది. దీంతో పలువురు ఉన్నతాధికారులు హెడ్ కానిస్టేబుల్ షేక్ అమీద్ ను పోలీస్ శాఖలో అత్యంత ప్రతిభ కనబరిచి శిక్షణలో ఎక్కువ మార్కులు సాధించి ఎస్ఐగా శిక్షణ పూర్తి చేసుకున్న ఏలూరు రేంజ్ కు వచ్చి డీఐజీకి రిపోర్ట్ చేసిన నూతనంగా ఎస్సై అయిన షేక్ ఆఫీర్ ఆలీని పలువురు ఉన్నతాధికారులు అభినందించారు. తన తల్లిదండ్రుల క్రమశిక్షణ పట్టుదల తనను ఎస్ఐగా తీర్చిదిద్దాయని తాను తన తండ్రిలా నీతి నిజాయితీలతో బాధ్యతగా పోలీస్ శాఖ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తారని షేక్ ఆఫిర్ అలీ అన్నారు

## తాగునీటి సమస్యకు చెక్

◆ జలజీవన్ మిషన్ కింద ప్రత్యేక నిధులు ◆ తాగునీటికి రూ.36.55 కోట్లు మంజూరు
◆ సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు ◆ ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేస్తాం




**పర్చూరు, మార్చి 2 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. జల జీవన్ మిషన్ పథకం కింద పర్చూరు నియోజకవర్గంలోని 81 పనులకు గాను 36.55 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో రక్షిత తాగునీటి సరఫరా, ఆర్వో ప్లాంట్ల నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయిల ఏర్పా టు తదితర పనులకు ఈ నిధులతో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. సిఎం చంద్రబాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి న 8 నెలల్లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో గ్రామాలలో దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. చిన్నగంజాం మండలానికి 27 వర్కులు 8.19 కోట్లు, మార్టూరు మండలానికి నాలుగు వర్కులు 2.30 కోట్లు, ఇంకొల్లు మండలానికి 15 వర్కులకు 4.21 కోట్లు, కారంచేడు మండలానికి 16 వర్కులకు గాను 9.68 కోట్లు, పర్చూరు మండలానికి 13 వర్కులకు గాను 7. 34 కోట్లు, యద్దనపూడి మండలానికి 6 వర్కులకు గాను 4.84 కోట్లు మంజూర అయినట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో త్రాగునీటి ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచినా పేదలకు మంచినీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యా చింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జలజీవన్ మిషన్ జీవం లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ లక్ష్యాలు అధిగమించి ప్రజలకు సురక్షిత నీరు అందించనున్నట్లు తెలిపారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాలలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు.

## 3న కలెక్టరేట్‌లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

### సద్వినియోగం చేసుకోవాలి..రాప్తాడులో పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు.. ప్రజలు గమనించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మార్చి 02 నవభూమి** ఈనెల 03వ తేదీన అనంతపురం కలెక్టరేట్ లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు.లిఇంతకుముందు రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి రాప్తాడు ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 3వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రకటించడం జరిగిందని, కొన్ని అనివార్య కారణాలవల్ల రాప్తాడులో నిర్వహించదలచిన పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యూనివర్సిటీలలో విద్య మిధ్యగా మారింది



**ఒంగోలు, మార్చి 2 (నవ భూమి)** యూనివర్సిటీల లో విద్య మిధ్య గా మారిందని,ఉన్నత విద్యకు ప్రభుత్వ పాలకులు మంగళం పాడారని,ఇంటి పేరు కస్తూరి వారు, ఇంటి నిండా గబ్బిలాల వాసన.అన్న చందంగా గతంలో పేరుగాంచిన యూనివర్సిటీల పనితీరు ఉందని, రాష్ట్రంలోని 18 యూనివర్సిటీల లో 76% పోస్టులు ఖాళీ గా ఉన్నాయని వాటి వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 18 యూనివర్సిటీలో 4,330 పోస్టులు ఉండగా కేవలం 1,048 మందే! పర్మినెంట్ఉద్యోగులు ఉన్నారని ,శాశ్వత నియమకాలు లేక ఒప్పంద ,పార్ట్ టైం వారితోనే నెట్టు కొస్తున్నాయని,రాష్ట్రంలో పలు యూనివర్సిటీ ల లో ఆచార్యులు లేక విద్యార్థుల వికట్లు పడుతు న్నారని సైదా తీవ్రంగావిమర్శించారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వందేళ్ల చరిత్ర గల ఆంధ్ర వర్సిటీలో 531. పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ రాష్ట్రం లోని పలు యూనివర్సిటీ ల లో వందలాది పోస్టులు ఖాళీ అయ్యాయని, పాఠాలు చెప్పే,! ఆచార్యులు లేరు. చదువు కోవడమే విద్యార్థుల విధిగా మారిందని ఆయన అన్నారు.ఇటీవల 10 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ ను నియమిస్తే. ఒక్క యూనివర్సిటీకి కూడా ముస్లిం మైనార్టీ వర్గాల నుంచి,వైస్ ఛాన్సలర్‌గా నియ మించ క పోవడం ఏ సామాజిక న్యాయ అని ఆయన ప్రశ్నించారు. హాస్టల్లో సౌకర్యాలు మృగ్యం, తరచూ భోజనా ల్లో పురుగులు.బల్లులు దర్శనమిస్తున్నాయని అప్పుడప్పుడు ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారని, బాలికల వసతి గృహాల్లో సౌకర్యాలు మృగ్యం అయ్యాయని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల లోని అన్ని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని. హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,విద్యార్థులకుపౌష్టికాహారంఅందించాల ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు.

## పర్చూరులో అతహర్ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన

**పర్చూరు, మార్చి 2 (నవభూమి)** పర్చూరులో దాతల సహకారంతో నూతనంగా నిర్మించనున్న మసీదుకు ఆదివారం శంకుస్థాపన చేసినారు. గతంలో ఉన్న పాత మసీదులో వర్షాకాలంలో ప్రార్థన చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో దాన్ని పడగొట్టి దాని స్థానంలో కొత్త మసీదు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మసీద్ నిర్మాణ కమిటీ సభ్యులు, దాతలు, మత పెద్దలు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మసీదు నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. మసీద్ నిర్మాణంలో భాగస్వాములు అయ్యే వారికి అల్లా యొక్క కృప అందరిపై ఉండాలని దువా అందజేశారు. మసీద్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతా ఆర్థిక సహాయం అందజేయాలని మసీదు కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# 9నెలల్లో 69 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ఇచ్చాం

**అనంతపురం మార్చి02 నవభూమి** అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి 9 నెలల్లో 50 మందికి 69 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు ఇచ్చామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 9వ విడత కింద ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లక్ష్మీ నగర్ కు చెందిన హనుమక్కకు 36 వేల రూపాయలు, నాలుగవ రోడ్డుకు చెందిన రఫీద్దీన్ కి 2లక్షల 17వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే దగ్గుపాటి అందజేశారు. చెక్కులు అందుకున్న బాధితులు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గ పరిధిలో 50 మందికి 9 విడతల్లో 69 లక్షల 16వేల 183రూపాయలు సాయం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే నియోజకవర్గంలో బాధితులకు సాయం అందిస్తున్నారన్నారు రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నట్లు చెప్పారు. అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని.. నెంబర్ వైపు సంక్షేమ పథకాలు కూడా అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి



## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై, హెూం మినిస్టర్ అనితాకి ఫిర్యాదు చేసిన తెలుగు మహిళలు



**అనంతపురం మార్చి 02నవభూమి** వైసిపి మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన గోరంట్ల మాధవ్ ఇటీవల విజయవాడ క్రైం పోలీసులు నోటీసులు అంజేయగా కేసు వివయమై ప్రస్తావించకుండా అసందర్భంగా ఉద్దేశపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఉద్దేశిస్తూ రాష్ట్రంలో అంతర్యుద్ధం మొదలవుతుందని, ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని కూల తోయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , వారి నాయకులు కుట్రలు పన్నుతున్నారని నిస్సందేహంగా తేటతెల్లమవుతున్నది. కావున సమాజంలో ప్రజల మధ్య వర్గ విభేదాలు, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే లా మీడియా సమక్షంలో బెదిరించిన వైసిపి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వాలతో తెలుగు ప్రజలు కలిసి సంతోషంగా జీవనం సాగించేలా పరిస్థితులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని మరియు తెలుగు మహిళలు కంఠదేవి , మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ఆందోళనతోనే అపార్థాలు విహారయాత్ర డబ్బులు

# నిర్వాహకులకు అందించా

- మాకు డబ్బు చేరింది..కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తాం:
- స్పష్టం చేసిన నిర్వాహకులు ◆ కాలసముద్రం సనత్ కుమార్ వెల్లడి

**అనంతపురము, మార్చి 2నవభూమి** సిక్కిం రాష్ట్రంనకు విహారయాత్ర నిమిత్తం వెళ్లిన సమయంలో చోటుచేసుకున్న సమాచార లోపం వల్ల డిపాజిటర్ల నుంచి తీసుకున్న డబ్బు విషయమై ఆందోళన చెందిన భాగస్వాములు (నిర్వాహకులు) అపార్థాలు చేసుకున్నారని కాలసముద్రం సనత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విహారయాత్ర నిమిత్తం వెళ్లిన సమయంలో తీసుకున్న డిపాజిట్ మొత్తంలో డబ్బులు భద్రంగా ఉన్నాయని, వాటిలో 41 లక్షలను అనంతపురంలో నిర్వాహకుల్లో ఒకరైన కుంచపు సాంబశివుడు ద్వారా అందజేయమైనదని పేర్కొన్నారు. మిగిలిన 12 లక్షలు చెల్లించాల్సి ఉందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో తాను నగదును తనతోనే ఉంచుకున్నారని, నిర్వాహకులు బిజీగా ఉండడంతో వారికి సమాచారం ఇవ్వలేకపోయానని, ఇతరులను నమ్మి పెద్ద మొత్తంలో నగదును వారికి అప్పజెప్పలేక తన వెంట తెచ్చుకున్నట్లు, ఆ సమయంలో సెల్ ఫోను పనిచేయకపోవడం వల్ల నిర్వాహకులు, విహారయాత్రకు వచ్చిన కొందరు తీవ్ర ఆందోళనకు గురి కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో నిర్వాహకులు సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్ టక్ లో పోలీసులను ఆశ్రయించారని, ఆ విషయం తనకు తెలియలేదని పేర్కొన్నారు. తర్వాత తాను ఫోన్ ద్వారా వారిని సంప్రదించి నగదు భద్రంగా ఉన్న విషయం తెలియజేశానని, దీంతో వారు స్థిమితపడ్డారని సనత్ కుమార్ పేర్కొన్నారు. అంతేకాకుండా, తనపై ఇచ్చిన ఫిర్యాదులు వెనక్కి తీసుకుంటూ రాత మూలకంగా గ్యాంగ్ టక్ పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా నగదు తమకు అందిందని, డబ్బుకు సంబంధించి మాకు సరైన సమాచారం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులు ఆశ్రయించాల్సి వచ్చిందని, ప్రస్తుతం అనంతపురంలో తాము కలుసుకుని విషయాలు తెలుసుకున్నామని నిర్వాహకులు మరో ప్రకటనలో తెలిపారు. సనత్ కుమార్ కు సంబంధించి తాము చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకుంటున్నామని, ఆ మేరకు భాగస్వాములతో రాత మూలకంగా సంతకాలతో సహా రాసుకుని ఈ సమాచారాన్ని అక్కడి పోలీసులకు తెలియజేశామన్నారు.



## ఘనంగా ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు



**బాపట్ల – నవభూమి :** లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా బాపట్లలోని క్షీర భావన్నారాయణ స్వామి గుడిని దర్శించుకుని,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు వద్ద ఆశీర్వచనాలు తీసుకున్నారు. తెన్నేటి పుట్టిన రోజు సందర్భంగా చీరాల నియోజకవర్గంలోని కోటయ్య అనాధ వృద్ధ శరణాలయం,ఊటుకూరి వెంకటసుబ్బమ్మ వెల్ఫేర్ సొసైటీ వారి పాండురంగ వృద్ధాశ్రమంలో మధ్యాహ్నం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి వృద్ధులకు నూతన వస్త్రాలు పండ్లు,స్వీట్స్, పిల్లలకి కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్,భీమా లీలా కృష్ణ,రైల్వే బోర్డు నెంబర్ పఠాన్ రాజేష్,దగ్గుమల్లి కిరణ్ కుమార్,ఆర్మీ విజయ్, చీరాల టీడీపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు,గవిని మణికంఠ,వెదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్

**బాపట్ల – నవభూమి :** 34వ గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్ మంగళవారం బాపట్ల మున్సిపల్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి మంతెన సుబ్బరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సెలక్షన్స్‌లో పాల్గొనే క్రీడాకారులు 2009 మార్చి 30తరువాత పుట్టి ఉండవలని,ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకొని రావలని,అలాగే బాలబాలికలు 55 కేజీల లోపు ఉండలన్నారు.సెలక్షన్స్ మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి జరుగుతుందని తెలిపారు.ఇక్కడ ఎంపిక కాబడిన క్రీడాకారులు అంతర్ జిల్లాల పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా రాఘవేంద్ర స్వామి రథోత్సవం



**కోసిగి మార్చి – 02 (నవభూమి )**కోసిగి మండల పరిధి అగసనూరు గ్రామంలో తుంగభద్ర నది ఒడ్డున వెలసిన శ్రీజగద్గురు గురు రాఘవేంద్రస్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురు రాఘవేంద్రస్వామి సప్త వారోత్స వాల్లో భాగంగా ఉత్తరాధనను పురస్కరించుకుని విశేష పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి వెంకటేశు లు ఆధ్వర్యంలో సుప్రభాత సేవతో ఉత్సవాలకు అంకురార్పణ పలికారు. అనంతరం ఉత్సవమూర్తి ప్రహ్లా దరాయల పల్లకోత్సవం అనంతరం స్వామివారి పల్లకిని తుంగభద్ర నది వరకు మంగళవాయిద్యాలతో ఊరేగింపు గా తీసుకెళ్లారు. అనంతరం రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం ముందుకు సాగింది. అగసనూరు గ్రామంతో పాటు సాతనూరు, జూకూరు, మూగలదొడ్డి, కందుకూరు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### రాజ్యాంగం,చట్టాల పట్ల

# చంద్రబాబుకు గౌరవం లేదు

- జగనన్న కులం,మతం,పార్టీలు చూడలేదు. పేదరికం ప్రామాణికంగా చేసుకుని పథకాలు అమలు
- జగనన్న ప్రజలతో పొత్తు పెట్టుకుని మీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడతారు.
- వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- ప్రతినెలా 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు
- 20 లక్షలు ఉద్యోగాలు మాట ఏమైంది




**అనంతపురం బ్యూరో మార్చి 02 నవభూమి** శాసనసభ్యుడిగా ప్రమాణం చేసిన సమయంలో భయం లేకుండా, పక్షపాతం లేకుండా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలందరికీ న్యాయం చేస్తానని ప్రమాణం చేసిన చంద్రబాబు...ఈరోజు వైసిపి వారికి డైరెక్ట్‌గా కాని, ఇన్‌డైరెక్ట్‌గా కాని పనులు చేయకూడదు. చేయమని తెగేసి చెబుతున్నాడు. పథకాలు ఇవ్వకూడదు, సాయం అందకూడదని చెబుతున్నాడు" అని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రజలతో ఎన్నుకోబడ్డ ముఖ్యమంత్రులు ఎంతోకొంత జవాబుదారీతనంగా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేందుకు ప్రయత్నాలు చేశారు. చంద్రబాబు ప్రజలతో కాకుండా జనసేన, బిజెపి, ఈవీఎంఒలతో పొత్తు పెట్టుకుని గెలిచాడు కాబట్టి నిక్కచ్చిగా ప్రజలను ధిక్కరించి మాట్లాడుతున్నాడు%ొ%గత 9 నెలలుగా గమనిస్తే నిరుద్యోగ భృతి ఊసేలేదు. 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని, అప్పటిదాకా ప్రతినెలా 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. నిరుద్యోగులంతా జగనన్న వైపు వెళ్లి పోరాటాలకు సిద్ధమయ్యారు. అలాగే 18 ఏళ్లు నిండిన అక్కచెల్లెమ్మలకు ప్రతినెలా 1500 ఇస్తామని చెప్పారు. 9 నెలలుగా ఒక్కరూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా పెట్టాడంటే అదీలేదు. మహిళలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోలేదు. మరి వీరందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిగా, జగనన్న తోబుట్టువులుగా భావించాడేమో. అందుకేనేమో వైసిపి వాళ్లకు పథకాలు ఇవ్వమని చెబుతున్నాడు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు వడ్డీ లేకుండా 10 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఆ పథకానికి కూడా ఒక్కరూపాయికేటాయించలేదు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఎంత ఇచ్చినా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి వెంట ప్రయాణం చేస్తారని అనుకున్నారేమో%ొ%50 ఏళ్లు దాటినబిసి,ఎస్సి,ఎస్టి,మైనార్టీలకు పింఛన్లు ఇస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. జగనన్న కులం,మతం,పార్టీలు చూడలేదు. కేవలం పేదరికం ప్రామాణికంగా చేసుకుని పథకాలు అమలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేశారు. వాలంటీర్లను పెట్టి ఇంటింటికీ పథకాలు అందించారు. మీరు కూడా ఆ వాలంటీర్లను కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతో వారిద్వారానే పథకాలు ఇస్తారని ప్రజలు భావించారు. సూపర్%–%6 పథకాలు అమలు చేస్తామని చెబితే నమ్మి ఓట్లేశారు..చేయాలనుకున్నవే చెబుతున్నారు. చేస్తున్నవే చెబుతున్నారు. జగనన్న అప్పులు చేస్తున్నారని, రాష్ట్రాన్ని మరో శ్రీలంకగా మార్చుతున్నారంటూ చెప్పిన చంద్రబాబు మీరు చేస్తున్నదేమిటి. జగనన్న 23%–%24లో 79 వేల కోట్లు అప్పులు తెస్తే 24%–%25కు మీరు ప్రకటించింది 98 వేల కోట్లు అప్పులు తీసుకురావాల్సి ఉందని చెప్పి లక్షా 31 వేల కోట్లు తెచ్చారు. 25%–%26కు లక్షా 14 వేల కోట్లు అప్పులు తీసుకురావాల్సి ఉందని చెప్పి లక్షన్నర కోట్లు తెస్తున్నారు. మీరు అప్పులు తెస్తూ పథకాలు అమలు చేయలేదు. 24%–%25లో దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఇవ్వాల్సి ఉండగా ఒక సిలిండర్ ఇచ్చారు. అందుకే ప్రజలు గుడ్డిదీపంగా మాట్లాడుకుంటున్నారు. తల్లికి వందనం అంటూ తల్లికి పంగనామం పెట్టారు. 25%–%26 ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్లు తల్లికివందనం పథకానికి బడ్జెట్ అవసరం కాగా 9400 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. రైతు భరోసాకు 12 వేల కోట్లు అవసరం కాగా 6300 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే సగం మంది రైతులకు భరోసా ఇవ్వదలుచుకోలేదు..జగన్‌మోహన్‌రెడ్డి ని అభిమానించే ప్రాంతాలకు, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు సాయం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లకు తిలోదకాలు ఇచ్చారు. జమిలి ఎన్నికలు వచ్చేలోపు మీరిచ్చే పథకాల గురించి ఎవరూ ఆలోచన చేయరు. జగనన్న మరోమారు ప్రజలతో పొత్తు పెట్టుకుని మీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడతారు%ొ

## జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు

**బాపట్ల – నవభూమి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు ప్రారంభించారు. మార్చి 8వ తేది వరకు నిర్వహించనున్నారు.మహిళలు సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి,మహిళల హక్కులు, సమానత్వం,భద్రత, రక్షణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు గురించి అవగాహన కల్పించేందుకు,మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని,స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.అందులో భాగంగా ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మహిళలకు,విద్యార్థిని లకు ప్రత్యేకంగా యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.యోగా, మెడిటేషన్ అనేవి భారతీయ సంస్కృతిలో ఒక భాగమని,ఇవి మన శరీరం,మనస్సులను సమతుల్యం చేస్తాయని,వీటిని అభ్యసించడం ద్వారా మానసిక వత్తిడిని జయించ గలుగుతామని,ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని,మనస్సు ప్రశాంతంగా ఉంటుందని,యోగా అభ్యాసం ద్వారా మనం పొందే ఉపయోగాలు అనేకమని,ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో యోగాసనాలు గురించి తెలుసుకొని వాటిని ఆచరించాలని పోలీసు అధికారులు సూచించారు.









## నేడే కోసిగిలో బీసీ కార్పొరేషన్ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు



**కోసిగి.మార్చి 2(నవభూమి )** మండల కేంద్రమైన కోసిగి ఎంపిడిఓ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ రాయితీ రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు నేడే అనగా సోమవారంనాడు .కోసిగి మండల పరిధిలోని అన్ని గ్రామములకు సంబంధించి స్టేట్ బ్యాంకు లో దరఖాస్తు చేసుకున్నటువంటి దరఖాస్తు దారులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించ బడునని ఎంపిడిఓ వెంకటేశ్వరులు తెలిపారు.అలాగే రెండవరోజున అనగా మంగళవారం నాడు గ్రామీణ బ్యాంకు, మరియు కెనరా బ్యాంకు, వారికి సంబంధిత బ్యాంకు మేనేజర్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించ బడునని ఎంపిడిఓ తెలిపారు. కాగా కోసిగి మండల పరిధిలోని అన్ని గ్రామములనుండి మూడు బ్యాంకులకు కలిపి మొత్తం 526 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కోసిగి మండలానికి 50 యూనిట్లకు సంబంధించి రాయితీ ఋణాలు 94.50 లక్షలరూపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా కూచిపూడి నృత్యం ప్రదర్శన



**బాపట్ల – నవభూమి :** రామకృష్ణ జయంతి సందర్భంగా బాపట్ల ఎంజీ రోడ్డులో రామకృష్ణ భక్త సమాజం వారు వైష్ణవి కూచిపూడి నృత్య నాట్యాలయం వారిచే ఘనంగా కూచిపూడి నృత్యం ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కుమారి వైష్ణవి కుమారి అక్షయ,శిరీష,అక్షర,పావని, వేదిక,జయకృష్ణ,ప్రణతి,తేజశ్రీ, సంతోషి,చక్రిత,దీక్షిత,భవిత, పావనీలు నృత్యం ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, భక్తులు తదితురులు పాల్గొన్నారు



# ధరల్లేక పండుమిర్చి రైతుల పాట్లు

**పోరుమామిళ్ల, – నవభూమి :**అనుకూ లించని వాతావరణం. ఓ వైపు తెగుళ్లు.. మరో వైపు తగ్గిన దిగుబడి..దీంతో కనీస ధరల్లేక పం డుమిర్చి రైతు విలవిల్లాడుతున్నాడు. వ్యవసా యాన్ని నమ్ముకుని లక్షలకు లక్షలు పెట్టుబడి పెడితే దిగుబడి తగ్గడం, రేట్లు గణనీయంగా తగ్గడంతో పరేషానలో పడిపోయారు. పోరు మామిళ్ల వ్యవసాయ డివిజనలో 600 ఎకరాల కు పైగా పండుమిర్చిని రైతులు సాగు చేశారు. పోరుమామిళ్ల మండలంలోని పుల్లీడు గ్రామం లోనే దాదాపు 300 ఎకరాలు పండుమిర్చి సా గు చేశారు. ఎకరాకు లక్ష నుంచి లక్షా 40వేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని సేద్యాలకే మరో 20వేలు, మిరప నారుకు, ఎరువులకు, కూలీల పెట్టుబడులు ఎక్కువవుతాయని రైతు లు చెబుతున్నారు. ఈ ఏడాది పండు మిరపకు వాతావరనం అనుకూలించకపోవడం, తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గి ధరకూడా పడి పో యాయని రైతులు చెబుతున్నారు. గత ఏడాది క్వింటా రూ.18వేలు ధర పలుకగా, ప్రస్తుతం రూ.12వేలు, రూ.13వేలు ధర పలుకుతోందన్నా రు. మిర్చి బాగా పండితే ఎకరాకు 15 క్వింటాళ్ల పైన దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం వాతావర ణం తెగుళ్ల కారణంగా ఎకరాకు పది క్వింటాళ్లు, ఐదు క్వింటాళ్లు నాలుగు క్వింటాళ్లు వచ్చే పరిస్థి తి ఏర్పడిందంటున్నారు. కనీసం పెట్టుబడు లైనా వెళితే ఈ సారి గడ్డున పడతామంటున్నా రు. అంతేకాకుండా గుంటూరుకు మిరప గ్రేడిం గ్ చేసి తీసుకెళ్లాలని, క్వాలిటీ బట్టి అక్కడ ధర నిర్ణయిస్తారన్నారు. అంతేకాక మిరపకు ఇంత వరకు ఇన్సూరెన్స ఇచ్చిన దాఖలాలు లేవన్నా రు. అలాగే రంగసముద్రం, నర్సింగపల్లె, గుర ప్పగారిపల్లె ప్రాంతాల్లో కూడా ఈ పండుమిర్చి సాగు చేసిన రైతులు కనీసం పెట్టుబడులు కూ డా వచ్చే పరిస్థితి లేదంటున్నారు. ఈ నష్టాలు కోలుకోలేనట్లుగా దెబ్బతీస్తున్నాయన్నారు.



# మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

**రాయచోటి– నవభూమి :** మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రామాంజనేయులు మాదిగ పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన గల అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించి వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ అమరుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించి ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున భూమి పంపిణీ చేయడమే కాకుండా ఆయా కుటుంబాల్లో ఒక్కొరికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకు రాష్ట్రంలో ఎటువంటి ఉన్నత విద్య, ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరిబాబు, ప్రజా సంఘాల నేతలు తాతయ్య, పామయ్య, హ్యూమన రైట్స్ స్టూడెంట్స్ నాయకులు శెట్టిపల్లి సాయికుమార్, ఎంఆర్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం



**మాడుగుల మార్చి 2 నవభూమి :** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు ఆదివారం తెలిపారు. కావున గ్రామ ప్రజలు భక్తులు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎడ్ల బండ పందాలు , నెల వేషాలు , శక్తి వేషాలు , రాత్రికి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ ప్రోగ్రాం వంటివి నిరహిస్తునట్లు ఆయన తెలిపారు.

## గోపవరం గుర్తుతెలియని మృతదేహం లభ్యం





**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉప్పలగుప్తం మండలం, గోపవరం గ్రామం పరిదిలోని ఆదివారం ఉదయంబండారు పట్టాభిరామయ్య మకాం ఎధురుగా గల అమలాపురం నుండి చల్లపల్లి గ్రామం వైపు పోవు పంట కాలువ లో సుమారు 50 నుండి 55 సంవత్సరములు గల గుర్తుతెలియని మగ శవమును ఉప్పలగుప్తం పోలీసు వారు గుర్తించినారు సదరు మృతదేహం పై కుడి చేతికి ఎర్ర త్రాడు, రెండుపేటల ఎర్ర త్రాడు ,మెడలో నల్లని త్రాడు ఉన్నవి సదరు మృతదేహంను గూర్చి గోపవరం దడాల శైలజ ఉప్పలగుప్తం యస్ఐ రాజేష్ ఫిర్యాదు ఇవ్వగా ఉప్పలగుప్తం యస్ఐకేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. కావున మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు ఉప్పలగుప్తం ఏస్.ఐ రాజేష్ సంప్రదించాల్సినదిగా కోరడమైనది

## అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం



**సుండుపల్లె, (నవభూమి) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ము ఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి లక్ష్యమని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగనమోహనరాజు తెలిపారు. శని వారం సుండుపల్లె మం డల కేంద్రంలోని ఆరెమ్మ వీధి, జనార్ధనరెడ్డి నగర్‌లలో రూ.15 లక్షలతో నిర్మించే పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆరెమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంపై ఆరా తీ శారు. టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, టీడీపీ నాయకులు శివరాంనాయుడు, మోహనబాబునాయుడు, సుబ్బరామ్, సురేశనాయుడు, కిరణ్‌కుమార్‌నాయుడు, జనసేన నాకులు ఒంటేరు రాజా తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ అధినేత చైతన్య రాజును పరామర్శించిన అమలాపురం మీడియా

**అమలాపురం. మార్చి2. (నవభూమి ప్రతినిధి)** మాతృ వియోగంతో విచారంలో వున్న అమలాపురం కిమ్స్ అధినేత కలిదిండి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ను అమలాపురం పాత్రి కేయులు ఆదివారం పరామర్శించారు . ఆయన తల్లి కలిదిండి లక్ష్మి కాంతమ్మ గతనెల 20 వతేదీన మృతిచెందారు. పరామర్శించినవారిలో బోళ్ల సతీష్ బి ఎ జె డబ్ల్యు రెడ్డి బాబు కొండేపూడి సత్యనారాయణ కదలి సూరిబాబు సుబ్బారావు హరిబాబు , మూర్తి, సామ్యేల్ , సాయి, పి వెంకటేశ్వరరావు (పి వి) ద డాల త్రిమూర్తులు తదితరులున్నారు.



# కూటమి బడ్జెట్ అంతా మాయాజాలం

- మాజీ ఉపసభాపతి కోన రఘుపతి ఘాటు విమర్శలు
- రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి సర్కార్
- ఊసేలేని మహిళల ఉచిత ప్రయాణం
- రైతు భరోసాకు అరకొర నిధులు




**బాపట్ల – నవభూమి :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ అంతా మాయాజలంగా ఉందని రాష్ట్రానికి ఒరిగేది ఏమి లేదని ఎన్నికల వాగ్దానాలు,సూపర్ సిక్స్ పథకాలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమైయ్యారని మాజీ ఉపసభాపతి, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జీ కోన రఘుపతి విమర్శించారు. వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అంకెల గారడీ బడ్జెట్‌లా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జమిలి ఎన్నికలు వస్తాయని అనే ఆలోచనతో ప్రజలను మభ్య పెట్టేందుకే ఈ అంకెల గారడి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఒక రంగానికి రూ.11 వేల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం రూ.6 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించారని విమర్శించారు. రైతు భరోసా రైతుని నట్టేట ముంచారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. ఆనాడు ఓట్ల కోసమే చంద్రబాబు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్,బాబు షూరిటీ బాండ్ అంటూ ఓటర్లను మభ్య పెట్టారన్నారు. అలాగే పేదల గృహాల ఊసే లేదని కోనా ఆగ్రహించారు. ఇక ఎస్సీ,ఎస్టీ,బీసీలకు సంక్షేమ నిధులు కేటాయించలేదని అంతా అబద్ధపు బడ్జెట్ అన్నారు. 2019 ఎన్నికల ముందు హడావుడిగా పసుపు,కుంకుమ అని మోసం చేశారనీ,కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.3.40 కోట్లు ఆదాయం వస్తుందని భ్రమ పెట్టడం జరిగిందన్నారు. కానీ ఆదాయం లక్ష కోట్ల రూపాయలు మించి లేదన్నారు. మహిళలకు రూ.1500లు పథకం అమలు కాలేదు,వంటగ్యాస్ సిలిండర్ ఇప్పటి వరకు ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను తూలనాడి మాట్లాడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. నిరుద్యోగులకు భృతి కల్పించలేదనీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కాలేదన్నారు. అదే విధంగా సూపర్ సిక్స్ అమలుకు నోచుకోవడం లేదనీ పేర్కొన్నారు. బెల్టుషాపులు విపరీతంగా పెరిగిపోయాని,మద్యం గ్రామ గ్రామాన పేదవారికి డోర్ డెలివరీ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు దోచుకుంటున్నారనీ ఆరోపించారు. సచివాలయాలను నిర్వీర్యం చేసే పనిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందుబాటులో ఉండేందుకు సచివాలయాలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టినట్లు తెలిపారు. పథకాలన్నీ నిర్వీర్యం చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుందన్నారు. ఆ క్రమంలోనే కూటమి ప్రభుత్వం బయటకి ఒకటి లోపల ఒకటి చెపుతూ వైఎస్ఆర్సిపి నాయకుల కార్యకర్తలకు అనేటువంటి వాళ్లకి ఎవ్వరికీ మేము సహయ సహకారాలు గాని పనులు గాని చేయము అని వార్నింగ్ ఇవ్వడంపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసిపి పార్టీ సానుభూతి పరులకు ఏ పని చేయొద్దు అని చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పరిపాలన చేయటం చేతకాకపోతే గతంలో జగన్మోహన్ రెడ్డి పార్టీలు చూడకుండా ఎలా చేశారో చూసి నేర్చుకోవలన్నారు. మి కన్నా చిన్నవాడ్కెనటువంటి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాల్లో అందరికీ ఆదర్శప్రాయంగా కులాలు,మతాలు,రాజకీయ పార్టీలను చూడకుండా వివక్ష లేకుండా నిలిచారన్నారు. వైయస్సార్ పార్టీకి ఓట్లు వేసిన వారికి ప్రభుత్వం పథకాలు ఇవ్వనప్పుడు వైయస్సార్ పార్టీకి ఓట్లు వేసిన వాళ్ళ ప్రభుత్వానికి పన్నులు ఎందుకు కట్టాలి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,కె.చెంచయ్య,ఎంపీపీ హరిబాబు,జోగి రాజా,పిన్నిబోయిన ప్రసాద్,అంకమ్మరావు సముద్రాలు గౌడ్,దేవరకొండ గోపి,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా

**విశాఖపట్నం– నవభూమి :** మీరు ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేస్తుంటారా?...వేగంగా వెళ్లాలనే తాపత్రయంలో ట్రాఫిక్ నిబంధనలను పట్టించుకోరా?...ఇకపై అలా చేస్తే మీ జేబు ఖాళీ కావడం ఖాయం. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన మోటారు వాహన చట్టాన్ని ఈనెల ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్నట్టు సీపీ శంఖబ్రతబాగ్చి ప్రకటించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు కొత్త చట్టంలో జరిమానాలను భారీగా పెంచేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారికి ముకుతాడు వేసేందుకు పోలీసులు ఎక్కడికక్కడ స్పెషల్ డ్రైవ్‌లు పెట్టి జరిమానాలు విధిస్తున్నా సరే కొంతమంది వాహన చోదకుల ధోరణి మార్చుకోవడం లేదు. నామమాత్రపు జరిమానాలు విధిస్తుండడంతో నిబంధనలను బేఖాతరు చేసేస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నిబందనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించేలా కేంద్రం నూతన మోటారు వాహన చట్టం (ఎంవీ యాక్ట్ 2019) రూపొందించింది. నిబంధనలు పాటించని వారికి జరిమానాలను భారీగా పెంచింది. అలాగే విధించిన జరిమానాలను కచ్చితంగా 90 రోజుల్లోగా చెల్లించాలని నిబంధన విధించింది. ఒక తప్పును పదేపదే చేస్తే జరిమానా మొత్తాన్ని మరింత పెంచేసేంది. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన మోటారు వాహన చట్టాన్ని అమలు చేసేందుకు రాష్ట్రం ప్రభుత్వం కూడా సిద్ధమైంది. ఈనెల ఒకటి నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. దీనిని నగర పరిధిలో కూడా అమలు చేస్తున్నట్టు సీపీ శంఖబ్రతబాగ్చి ప్రకటించారు. నూతన చట్టం ప్రకారం ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితోపాటు వెనుక కూర్చొనే వ్యక్తి (పలియన్ రైడర్) కూడా విధిగా హెల్మెట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. వాహనం నడిపే వ్యక్తి హెల్మెట్ పెట్టుకోకపోతే ఇప్పటివరకు రూ.వెయ్యి జరిమానా విధించగా, ఇకపై కూడా రూ.వెయ్యి మాత్రమే విధిస్తారు. రెండోసారి పట్టుబడితే మాత్రం రూ.రెండు వేలు చెల్లించాల్సి ఉంటుంది. బైక్ వెనుక కూర్చొనే వ్యక్తి హెల్మెట్ పెట్టుకోనట్టయితే దానికి కూడా రూ.వెయ్యి జరిమానా విధిస్తారు. రెండోసారి అదే వ్యక్తి ఎక్కడైనా పట్టుబడితే మాత్రం రూ.రెండు వేలు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఏదైనా వాహనం నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే రూ.వెయ్యి జరిమానా విధిస్తారు. రెండోసారి పట్టుబడితే రూ.ఐదు వేలు కట్టాల్సి ఉటుంది. 18 ఏళ్లలోపు వారు (మైనర్‌లు) వాహనం నడిపితే ఇప్పటివరకు రూ.500 జరిమానా విధించగా...ఇకపై రూ.ఐదు వేలకు పెంచారు. 18 ఏళ్లు దాటినా వేర్వేరు కారణాల చేత డ్రైవింగ్ లైసెన్స్ పొందే అర్హత లేనివారు వాహనం నడుపుతూ పట్టుబడితే ప్రస్తుతం విధిస్తున్న రూ.500 జరిమానాను రూ.పది వేలకు పెంచారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ప్రస్తుతం రూ.వెయ్యి జరిమానా విధిస్తుండగా, ఇకపై రూ.1,500 కట్టాల్సి ఉంటుంది. ఒకవేళ రెండోసారి పట్టుబడితే రూ.పది వేలు కట్టాల్సి ఉంటుంది. ఆటో డ్రైవర్లు యూనిఫారం లేకుండా పట్టుబడితే ఇంతవరకూ రూ.150 జరిమానా విధించగా, ఇకపై రూ.300 విధిస్తారు. అలాగే ఆటో ప్రయాణికుల నుంచి అదనపు చార్జీ డిమాండ్ చేస్తే వారికి రూ.750 జరిమానా విధించనున్నారు. వాహనాన్ని అపరిమితవేగంగా నడిపితే ప్రస్తుతం రూ.400 జరిమానా విధిస్తుండగా ఇకపై రూ.వెయ్యి విధించనున్నారు. ప్రమాదకరంగా వాహనం నడిపినవారికి ప్రస్తుతం రూ.వెయ్యి జరిమానా విధిస్తుండగా, ఇకపై రూ.1,500 విధించనున్నారు. రెండోసారి పట్టుబడితే రూ.పది వేలు కట్టాల్సి ఉంటుంది. బైక్ రేసింగ్‌లకు పాల్పడేవారికి ప్రస్తుతం విధిస్తున్న రూ..వెయ్యి జరిమానాను రూ.ఐదు వేలకు పెంచారు. రెండోసారి పట్టుబడితే వారికి రూ.పది వేలు జరిమానా విధిస్తారు. రవాణా వాహనాలు ఓవర్‌లోడ్‌తో పట్టుబడితే ఇంతవరకు రూ.వెయ్యి జరిమానా చెల్లించగా, ఇకపై రూ.20 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి అదనపు టన్నుకి రూ.రెండు వేలు చొప్పున అదనంగా చెల్లించాలి. 108తోపాటు ఇతర అత్యవసర వాహనాలకు దారి ఇవ్వకుండా ఆటంకం కలిగిసతే ఇకపై రూ.పది వేలు జరిమానా విధించనున్నారు. వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోతే ఇంతవరకు రూ.వెయ్యి వసూలుచేయగా, ఇకపై రూ.రెండు వేలు కట్టాల్సి ఉంటుంది. రెండోసారి పట్టుబడితే రూ.4 వేలు జరిమానా చెల్లించాలి. రాంగ్ రూట్‌లో వాహనాలను నడపడం, సిగ్నల్ జంపింగ్ చేయడం వంటి ఉల్లంఘనలకు ఇకపై రూ.వెయ్యి కాకుండా రెండు వేల రూపాయలు జరిమానా కింద వసూలు చేయనున్నారు. ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాల్సిందే సీపీ శంఖబ్రతబాగ్చి విశాఖను రోడ్డు ప్రమాద రహిత నగరంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిందే. ఎవరైనా త్వరగా గమ్యం చేరుకోవాలనో...పోలీసులు చూడడం లేదనో సిగ్నల్ జంపింగ్‌లకు పాల్పడినా, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపినా సీసీ కెమెరాలు, పోలీసులు వాడే బాడీవార్న్ కెమెరాల నుంచి తప్పించుకోలేరు. పట్టుబడినవారు కొత్త చట్టం ప్రకారం భారీగా జరిమానా కట్టాల్సి ఉంటుంది. ఇది వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతుంది కాబట్టి అందరూ ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ వాహనాలను నడపాలి. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గడంతోపాటు వాహన చోదకులకు అనవసర ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి.



## ఘనంగా దుర్గా దేవి ఆలయ గోపురం శంకుస్థాపన



**మాడుగుల మార్చి 2 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక దుర్గాదేవీ ఆలయం లో గోపురం నిర్మాణానికి ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనాథుడు శంకుస్థాపన చేశారు. ఈ గోపురం నిర్మాణానికి 20 లక్షల రూపాయలతో ప్రతిపాదన చేశారు. ఇప్పటికే దాతలు విరరాలు ఇస్తుండగా పూర్తి నిర్మాణానికి మరింత సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్వీ కొండలరావు , ఏ ఎన్వి ప్రసాద్ , నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ కౌన్సిలర్



**ప్రొద్దుటూరు, (నవభూమి)** :ప్రొద్దుటూరులో మరో వైసీపీ కౌన్సిల ర్ పోసా వరలక్ష్మీ ఆమెభర్త పోసా భాస్కర్‌లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నా రు. శనివారం స్థానిక టీడీపీ కార్యాల యంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కౌన్సిలర్ పోసా వరలక్ష్మీ దంపుతులు పార్టీలో చేరారు. ఆమేరకు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి వారి కి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వైసీపీ వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని గుర్తించి వైసీపీ నుంచి వచే చ వారందరిని టీడీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తామన్నారు. పోసా వరలక్ష్మీకి 34 వవార్డులో సంపూర్ణ సహకారం అందించి వార్డు అభివృద్ధికి అన్ని విదాల సహకరించ డంతోపాటు వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు బచ్చల ప్రతాప్ మాజీ కౌన్సిల్లర్ తలారి పుల్లయ్య పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన రాకపోకలు సాగించని బస్సులు



**మాడుగుల మార్చి 2 నవభూమి :** మాడుగుల నుంచి సాగరం బ్రిడ్జి కం రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యి ఏడాది కావస్తున్న మాడుగుల మీదుగా పాడేరు నుంచి వచ్చే బస్సులు రాకపోకలు నిర్వహించక పోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి పాడేరు బస్సులు మాడుగుల మీదుగా రాకపోకలు సాగించడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాం లో సాగరం వెళ్ళే రోడ్డు లో బ్రిడ్జి నిర్మించిన నేటికీ బస్సులు రాకపోకలు సాగించకపోవడం గమనార్హం.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలుపై దృష్టి సారించాలి

**ప్రొద్దుటూరు – నవభూమి :** విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి వై.షంషుద్దీన్ పేర్కొన్నారు. శు క్రవారం ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడి టోరియంలో జాతీయ సైన్స్ దినోత్సవం సీవీ రామన్ సైన్స్‌క్లబ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతికమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతి?దిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూవిద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలనిసూచించారు. కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, సంస్కృతిస్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, సైన్స్‌క్లబ్ జిల్లా కన్వీనర్ విజయమోహన్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం ప్రొద్దుటూరు డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రతిభ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు సావిత్రమ్మ, శోభారాణి, వంశీకృష్ణ, సైన్స్‌క్లబ్ కార్యదర్శి అల్లాబకాష్, గోపీనాథరెడ్డి, సుబ్బానాయుడు, మహేశ్వరరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇళ్ల సర్వేలు పకడ్బందీగా చేయాలి : డీపీవో



**ఎర్రగుంట్ల, – నవభూమి :** సమగ్ర భూ సర్వేలో బాగంగా ఇళ్ల సర్వే ని పకడ్బందీగా చేయాలని జిల్లా పంచా యతీ అధికారి రాజ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని తిప్ప లూరులో ఆమె శనివారం పర్యటించి మ్యాప్‌ల ఆధారంగా కచ్చితమైన సర్వే చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆధేశించారు. స్వామిత్వపై ఆమె సిబ్బందితో చర్చించారు. చిలమకూరు, తిప్పలూరు, చిర్రాజుపల్ల, పోట్లదుర్తి, కల మల్ల, వెంకటాపురం గ్రామాల్లో ఇంకా సమగ్ర భూ సర్వేలో ఇళ్ల సర్వేలు చేయాల్సి వుండగా వాటిపై సమీక్షించారు. తడిచెత్తను, పొడిచెత్తను వేరుగా సేకరించాలన్నారు. సిబ్బందితో కలిసి ఆమె వీధుల్లో పర్యటించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో ఎన్టీఆర్ పింఛనను పరిశీలించి కొందరికి పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ తంతులయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.

## పెరుగుతున్న విద్యుత్ వాడకం



**విశాఖపట్నం– నవభూమి :** జిల్లాలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. వేసవి ఇంకా ప్రారంభం కాకముందే ఎండలు గట్టిగా కాస్తున్నాయి. ఫిబ్రవరి నెలలోనే 36.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సముద్ర తీర ప్రాంతం కావడంతో వేడి కాసింత అధికంగానే ఉంటోంది. వేడి నుంచి ఉపశమనం పొందడానికి అంతా ఫ్యాన్లు, ఏసీలు విస్తృతంగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం డిమాండ్‌కు మించి పెరిగింది. గత ఏడాది (2024) ఫిబ్రవరిలో సగటు విద్యుత్ వినియోగం రోజుకు 440 మిలియన్ యూనిట్లు కాగా ఆ ఏడాది 28వ తేదీన అత్యధికంగా 485 మి.యూనిట్లు వాడారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చూసుకుంటే సగటు వినియోగం రోజుకు 660 మి.యూనిట్లకు పెరిగింది. అత్యల్పంగా రెండో తేదీన 624 మి.యూనిట్లు వినియోగించగా, అత్యధికంగా 25వ తేదీన 712 మి.యూనిట్లు వాడేశారు. రాత్రి ఏడు గంటల సమయంలో విద్యుత్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారుల పరిశీలనలో తేలింది. పది లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో నివసిస్తున్న జనాభా 23 లక్షలు. ఈపీడీసీఎల్ కనెక్షన్లు సుమారు 10,03,794 వరకూ ఉన్నాయి అందులో గృహాలతో పాటు పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, రహదారుల పక్కన దుకాణాలు ఉన్నాయి. కనెక్షన్లు, ఆ మేరకు విద్యుత్ డిమాండ్, లోడు ఏటా పెరుగుతున్నాయి. 2024 ఫిబ్రవరితో పోల్చుకుంటే ఈ ఏడాది అదనంగా 220 మి.యూనిట్ల విద్యుత్ వినియోగం పెరిగింది. డిమాండ్‌కు తగినట్టుగా సరఫరా.. శ్యాంబాబు, ఎస్ఈ, విశాఖ సర్కిల్ పెరిగిన విద్యుత్ కనెక్షన్లు, వాటి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా చేస్తున్నాము. వేసవి ఇంకా ముందుంది. ఎంత అవసరమైనా కోతలు లేకుండా విద్యుత్ అందించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నాం.

## గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై రైతుల నిరసన



**పాచిపెంట, – నవభూమి :** పంట పొలాలకు వెళ్లేందు కు, వచ్చేందుకు వీలు లేకుండా చేశారని పలువురు రైతులు శనివారం ఉదయం గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై బైఠా యించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు గంట పాటు గ్రీన్‌ఫీల్డ్ నిర్మాణానికి సంబంధించిన వాహనాల ను అడ్డుకున్నారు. దీంతో వారి నిర్మాణ పనులకు ఆటంకం కలిగింది. స్థానిక తహసీల్దార్ డి.రవి వెంటనే నిరసన కార్యక్రమం వద్దకు చేరుకున్నా రు. ఈ విషయమై కలెక్టర్‌కు తెలియజేసి సమస్య ను పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో రైతులు నిరసనను విరమించారు. ఈసందర్భంగా తహసీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ రహదారి యాజమాన్యంతో మాట్లాడానని, ప్రతి 200 మీటర్లకు రైతులు, ప్రజల రాకపోకల దృష్ట్యా బ్రిడ్జిలు నిర్మించామని, హైవే పై నుంచి దాటే అవకాశం లేదని చెప్పారని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**విజయనగరం, – నవభూమి :** ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు చాలా వరకు ముందుగానే చేరుకున్నారు. కొందరు ఆలస్యంగా రావడంతో పరుగులు తీయడం కనిపించింది. మొదట ఆలయాలకు వెళ్లి పూజలు చేసిన అనంతరం తల్లిదండ్రులతో కలసి కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 66 కేంద్రాల్లో ఇంటర్మీయట్ పరీక్షలు మొదలయ్యాయి. తొలిరోజున మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ, సంస్కృతం సబ్జెక్టులకు పరీక్ష జరిగింది. జనరల్ గ్రూపునకు సంబంధించి 18,686 మంది హాజరు కావాల్సి ఉండగా, 18,178 మంది పరీక్ష రాశారు. 508 మంది పరీక్షకు దూరంగా ఉన్నారు. ఒకేషనల్ విభాగంలో 2980 మంది రావాల్సి ఉండగా 2596 మంది హాజరయ్యారు. 384 మంది రాలేదు. రెండు గ్రూపులు కలిపి 892 మంది పరీక్షకు దూరంగా ఉన్నారు. పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ నగరంలోని శ్రీచైతన్య, గాయత్రీ జూనియర్ కాలేజీల్లో జరిగే పరీక్ష కేంద్రాలను కలెక్టర్ అంబేడ్కర్ తనిఖీ చేశారు. వైద్య, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీశారు. కొన్ని గదుల్లో వెలుగు తక్కువగా ఉండటంతో వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల సిటింగ్ విధానాన్ని మార్చాలని సూచించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ కూర్మనాథ్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యుడు అప్పారావు ఉన్నారు.



# సిటీలో కో వర్కింగ్ స్పేస్

**విశాఖపట్నం, – నవభూమి :** నగరంలో ఐటీ కంపెనీలకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో 'స్పేస్' సమకూర్చే ఏర్పాట్లలో ప్రభుత్వం నిమగ్నమైంది. చిన్న కంపెనీలకు స్పేస్ సమకూర్చేందుకు మూడు నుంచి నాలుగు ఐటీ కన్సల్టెన్సీ కంపెనీలు ముందుకువచ్చాయి. చిన్న కంపెనీలకు సొంతంగా భవనాలు సమకూర్చుకునేంత ఆర్థిక వెసులుబాటు ఉండదు. ఇటువంటి కంపెనీలకు 'కో వర్కింగ్ స్పేస్' విధానంలో సదుపాయాలు సమకూర్చే ఐటీ కన్సల్టెన్సీ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఐటీ మంత్రి నారా లోకేశ్‌తో సమావేశం అయ్యాయి. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో ఐటీ సేవల నిర్వహణకు అనువుగా ప్రైవేటు భవనాలు గుర్తించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు వచ్చాయి. ఐటీ కంపెనీలకు రెండున్నర నుంచి మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో వసతి అవసరమన్న ప్రభుత్వం సూచన మేరకు అధికారులు పది నుంచి ప్రైవేటు భవనాలను పరిశీలించారు. మురళీనగర్ జంక్షన్‌లోని బొత్స స్క్వేర్, వీఐపీ రోడ్డులోని ఓ బిల్డింగ్, పాత జైలు రోడ్డు వద్ద గతంలో ఐటీ కంపెనీ నడిచిన భవనం, ఎంవీపీ కాలనీ, సీతమ్మధార, తదితర ప్రాంతాల్లో భవనాలను పరిశీలించారు. చదరపు అడుగుకు రూ.50 నుంచి రూ.60 అద్దె కలిగిన భవనాల వైపు ఐటీ కంపెనీలు మొగ్గుచూపే అవకాశం ఉంది. నగరంలో భవనాలపై అధికారులు ఒక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపినట్టు తెలిసింది. గుర్తించిన భవనాలను ఐటీ కన్సల్టెన్సీ సర్వీస్‌లు అందించే కంపెనీలు పరిశీలించాయి. త్వరలో ఆయా భవనాల యజమానులతో ఐటీ కన్సల్టెన్సీ కంపెనీలు ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ఆ తరువాత చిన్న కంపెనీలు వచ్చి ఐటీ కార్యకలాపాలు ప్రారంభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కో వర్కింగ్ స్పేస్...అంటే చిన్న కంపెనీకి రెండు వేల చదరపు అడుగుల స్పేస్ అవసరమనుకుంటే అందుకు తగిన ఫర్నీచర్, విద్యుత్, ఏసీ సదుపాయం కల్పించే బాధ్యత కన్సల్టెన్సీ కంపెనీ తీసుకుంటుంది. కొన్ని కంపెనీలు పది మంది, 15 లేదా 20 మందితో కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి. వారంతా కూర్చునేందుకు కుర్చీలు, మీటింగ్




హాల్ మాత్రమే కావాలి. ఒక భవనంలో పది నుంచి 20 చిన్న కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, నోయిడాల్లో కొద్దిపాటి స్పేస్ తీసుకుని కార్యకలాపాలు నిర్వహించే కంపెనీలు ఎక్కువగా ఉంటాయని ఐటీ నిపుణుడొకరు తెలిపారు.

# అంకితభావంతో పనిచేస్తా

**విశాఖపట్నం, – నవభూమి :** సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా అంకిత భావంతో పనిచేస్తానని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం సెనేట్ హాల్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రతిష్టాత్మక వర్సిటీకి వీసీగా నియమించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు రాజశేఖర్ చెప్పారు. యూనివర్సిటీ వందేళ్ల వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో అనేక సవాళ్లు తన ముందున్నాయన్నారు. వాటిని అధిగమిస్తూ సంస్కరణలు చేపట్టడం ద్వారా వర్సిటీ ఖ్యాతిని ఇనుమడింపజేస్తానని పేర్కొన్నారు. వందేళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తామన్నారు. యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో నిలపాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీ ప్రగతికి కృషిచేస్తానని, ఇందుకు ఉద్యోగులంతా సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్-2047కు వర్సిటీ కూడా తన వంతు సహకారాన్ని అందిస్తుందన్నారు. ఎంతోమంది మహనీయుల స్ఫూర్తి, కృషి ఫలితంగా వర్సిటీ ఉన్నత స్థానంలో నిలిచిందని, దీనిని ముందుకు తీసుకువెళతామన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించేలా కరిక్యులమ్‌కు రూపకల్పన చేస్తామన్నారు. కేంద్రీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ వనరులు, నిధులు పెంపొందించుకునేందుకు కృషిచేస్తామని వివరించారు. ఏఐ వంటి అధునాతన సాంకేతికతలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళతామన్నారు. ఉన్న వనరులతోనే అత్యుత్తమ ఫలితాలను అందించేందుకు కృషిచేస్తామని స్పష్టంచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా నడిపించేందుకు కృషి చేస్తామని స్పష్టంచేశారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్న సీఎం చంద్రబాబునాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం



చేశారు. వర్సిటీకి జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యార్థుల కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మాదిరిగా లీడర్ షిప్ అకాడమీలు, క్లబ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇండస్ట్రీ, అకాడమీ మధ్య పరస్పర సహకారాన్ని అందిపుచ్చుకునేందుకు అనుగుణంగా పరి శ్రమలకు చెందిన నిపుణుల సేవలను వినియోగించుకుంటామన్నారు. వర్సిటీలో ఫ్యాకల్టీ సమస్య ప్రధానంగా ఉందని, ప్రభుత్వ సహకారంతో ఈ సమస్యను అధిగమిస్తామని స్పష్టంచేశారు. మహనీయులకు నివాళులు బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ ముందుగా ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, వర్సిటీ వ్యవస్థాపక ఉప కులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో రెక్టార్ కిషోర్‌బాబు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈఎన్ ధనుంజయరావు, ప్రిన్సిపాల్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రిన్సిపాల్స్, డీన్లు, ఇతర అధికారులతో ఆయన అకడమిక్ సెనేట్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. బాధ్యతల స్వీకరణ ప్రక్రియకు ముందు ఎవరూ పూల బొకేలు, శాలువాలు, బహమతులు తీసుకురావొద్దంటూ ముందుగానే సర్క్యులర్‌ను పంపించారు. అనం తరం సెనేట్ హాలులో వివిధ విభాగాల నుంచి వచ్చిన ఫ్యాకల్టీ, సిబ్బందితో పరిచయ కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ చాక్లెట్ ఇచ్చి వారి వివరాలను తెలుసుకున్నారు. అవినీతికి దూరంగా ఉంటానంటూ ప్రతిజ్ఞ వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన తరు వాత ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ అవినీతికి దూరంగా ఉంటానంటూ ప్రతిజ్ఞ చేశారు. పారదర్శకంగా, అవినీతి రహితంగా విశ్వ విద్యా లయాన్ని ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు. అనంతరం పరిశోధకులకు సంబం ధించిన కొన్ని దస్త్రాలపై ఆయన సంత కాలు చేశారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి దూరంగా ఉంటా వీసీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ ప్రతిజ్ఞ ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ తన పనితీరు ఎలా ఉండబోతోందో వర్సిటీ వర్గాలకు సంకేతాలను పంపించారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చేవారు శాలువాలు తీసుకురావద్దంటూ ముందే సర్క్యులర్ జారీ చేయించిన ఆయన...బాధ్యతలు స్వీకరణ అనంతరం ప్రతిజ్ఞ కూడా చేశారు. అవినీతి, ఆశ్రితపక్షపాతానికి దూరంగా ఉంటానంటూ ఉద్యోగులు, అధికారుల ముందు ప్రమాణం చేశారు. అంకితభావంతో వర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్స్, డీన్‌లతో నిర్వహించిన సమావేశంలో కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. అవినీతికి దూరంగా ఉండాలని సూచించారు.

### షాపు తొలగిస్తే

# పురుగుమందు తాగి ఛస్తాం

**సాలూరు, – నవభూమి :** తమ షాపును తొలగిస్తే ఇక్కడే పురుగు మందు తాగి చస్తామని పట్టణంలోని 18వ వార్డు వెల్లంకి వీధికి చెందిన నాగిరెడ్డి సతీష్, సుగుణమ్మ ఆం దోళన చేశారు. వెల్లంకి వీధిలో అనుమతులు లేకుండా నిర్మించుకున్న వారి షాపును కూల్చేం దుకు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ సత్యనారా యణ శనివారం అక్కడికి వెళ్లారు. ప్రొక్లయిన ర్‌తో పాటు అధికారులను, పోలీసులను వెంట తీసుకుని వెళ్లారు. విషయం తెలుసుకున్న షాపు నిర్మాణదారులు నాగిరెడ్డి సతీష్, సుగుణ మ్మలు పురుగు మందు సీసాతో అక్కడకు చేరుకున్నారు. తమ షాపును తొలగిస్తే పురుగు మందు తాగి ఇక్కడే చనిపోతామని నిరసన తెలిపారు. 'సుమారు 30 ఏళ్లగా నా భర్త నాగి రెడ్డి నర్సింగరావు ఇదే షాపులో టైలరింగ్ చేశా రు. ఇటీవల ఆయన మరణించారు.. ప్రస్తుతం నా కుమారుడు నాగిరెడ్డి సతీష్ పేరుతో షాపునకు పన్ను చెల్లిస్తున్నామని' సుగుణమ్మ తెలిపారు. తమ షాపును కూల్చే ముందు మున్సిపాల్టీలో అక్రమంగా నిర్మాణం చేపట్టిన అన్ని షాపులను తొలగించాలని లేకుంటే ఇక్కడే పురుగు మందు తాగి చనిపో తామని ఆందోళన చేశారు. అయినా మున్సిపల్ కమిషనర్.. పోలీసుల సహాయంతో షాపును కూల్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు కలుగజే సుకుని షాపును కూల్చితే సహించేది లేదన్నా రు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇక్కడ నుంచి షాపును కూల్చవద్దని సుమారు వంద మందితో తనకు వినతిపత్రం ఇప్పించాలని సూచించారు. దీంతో బాధితులు అలా చేస్తామ ని చెప్పటంతో కమిషనర్ తన సిబ్బంది, యంత్రాలతో వెనుతిరిగారు.



## పాఠశాలను తరలించొద్దు



**బలిజిపేట, – నవభూమి :** పలగర పంచాయ తీ గుడివాడ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను తర లించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ శ్యాంబాబు మాట్లాడారు. మడ్డువలస రిజర్వాయర్ ముంపు గ్రామం నుంచి వచ్చిన 500 నిర్వాసిత కుటుంబాలకు సంబంధిం చి పిల్లల చదువు కోసం ప్రత్యేకంగా ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పట్నుంచి పిల్లలు ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ వస్తున్నారని చెప్పారు. నేడు మోడల్ స్కూల్ పేరుతో ఈ పాఠశాల విద్యార్థులను పలగర గ్రామానికి తరలించేందుకు చర్యలు తీసుకోవడం తగదన్నారు. చిన్న పిల్లలు అంత దూరం వెళ్లడానికి ఇబ్బందులు పడతారన్నారు. ఆ దారిలో రెండు చెరువుల ను, శ్మశాన వాటికను దాటి వెళ్లాల్సి ఉంటుందని తెలిపా రు. వర్షాకాలంలో చాలా ఇబ్బం దులు ఎదురవుతాయన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుడివాడ పాఠశాలను తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 3,4,5 తరగతులే వెళ్తాయి గుడివాడ కాలనీలో ఉన్న పాఠశాల యధావిధిగా అక్కడే ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పలగర పంచాయతీ కేంద్రంలో మోడల్ ప్రైమరీ పాఠశా లకు ప్రతిపాదన పంపించాం. దీంతో 3, 4, 5 తరగతుల విద్యార్థులు మాత్రమే మోడల్ స్కూల్‌కి వెళ్తారు. గుడి వాడ పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉండగా ఒకటి, రెండు తరగతులు 13 మంది, 3నుంచి 5 తరగతుల వరకు 12 మంది ఉన్నారు. 3, 4, 5 తరగతుల పిల్లలను పలగర మోడల్ స్కూల్‌లో చేర్పిస్తాం. మిగిలిన 13 మంది ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తారు.

## ఉచిత గ్యాస్‌కు.. సాంకేతిక చిక్కులు



**మెళియాపుట్టి, – నవభూమి :** మెళియాపుట్టి మండలం జలగలింగుపురం గ్రామానికి చెందిన నడిమింటి సరోజినికి భారత్ గ్యాస్ ఏజెన్సీ కనెక్షన్ ఉంది. తెలుపు రేషన్ కార్డుతోపాటు బ్యాంక్ లింకేజీ ఉన్నా.. కూటమి ప్రభుత్వం 'దీపం-2' పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ ఆమెకు అందడం లేదు. గ్యాస్ రాయితీ డబ్బులు ఆమె బ్యాంకు ఖాతాలో జమకావడం లేదు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకపోతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. మెళియాపుట్టి మండలంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో సుమారు 10,500 కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో సుమారు 1500 కనెక్షన్ల ఖాతాదారులకు 'దీపం-2' పథకం కిందట ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ డబ్బులు జమకాలేదని అధికారులు గుర్తించారు. ఇంకా మరో 1,500 మంది వరకూ ఈ పథకం వర్తించలేదని సమాచారం. జిల్లాలోని ప్రతి మండలంలోనూ ఇదే పరిస్థితి. అధికంగా సాంకేతిక కారణాల వల్లే సబ్సిడీ డబ్బులు జమ కాలేదని తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు కొంతమందికి అందడం లేదు. సాంకేతిక సమస్యలే దీనికి కారణమని తెలుస్తోంది. గతేడాది నవంబరు 1న ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురంలో సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్టు ప్రకటించారు. ముందుగా వినియోగదారులు సిలిండర్ ధర ఏజెన్సీలకు చెల్లించాలని, రెండు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం సబ్సిడీ కింద వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ మేరకు తొలివిడత కింద ఇప్పటివరకూ 70 శాతం మందికి మాత్రమే సిలిండర్ రాయితీ డబ్బులు వారి ఖాతాకు జమయ్యాయి. తొలి సిలిండర్ సరఫరాకు ఇంకా నెలరోజులు మాత్రమే గడువు ఉండడంతో సిలిండర్ సబ్సిడీ తమకు వర్తిస్తుందో లేదోనని మిగిలిన గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

## అమల్లోకి ట్రాఫిక్ నిబంధనలు

**శ్రీకాకుళం – నవభూమి :** మోటారు వాహన చట్టంలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చేశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం నుంచే మోటారు వాహన చట్టాలను మరింత కఠినంగా అమలు చేసేలా రవాణా, పోలీసుశాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. తొలిరోజు వాహనదారులకు పూలు ఇచ్చి.. చట్టాలపై అవగాహన కల్పించారు. ఇకపై వాహనదారులు ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతామంటే కుదరదు. హెల్మెట్ తప్పనిసరి. ఆపై అన్నిరకాల ధ్రువపత్రాలు ఉండాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడంతోపాటు లైసెన్స్‌లనూ సైతం రద్దు చేయనున్నారు. 'ఈ-చలానా' ద్వారా అపరాధ రుసుం విధించనున్నారు. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. ప్రతి వాహనదారుడి వివరాలు అందులో ఉంటాయి. గతంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారు... చలానా కట్టనివారి వివరాలు ఇట్టే అందుబాటులోకి వస్తాయి. దానికి అనుగుణంగా జరిమానాలు విధిస్తారు. అలాగే ఈ-చలానాలు ఆన్‌లైన్‌లో చెల్లించే విధంగా ఎం-పరివార్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

